# 50 మంది వృద్ధులకు కళ్లజోళ్ల పంపిణీ 26-3-2013




రేపల్లె రూరల్, న్యూస్‌లైన్: వృద్ధులకు మెరుగైన కంటిచూపు అందించాలనే ఉద్దేశంతో ఉచిత నేత్రవైద్యశిబిరాలు ఏర్పాటుచేసి, కంటి శస్త్రచికిత్సలు చేయించడం అభినందనీయమని రిటైర్డ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ తుంగల వెంకటేశ్వరరావు కొనియాడారు. తానా చైతన్య స్రవంతి కార్యక్రమాలు పురస్కరించుకుని ఎంసీఏ, శంకర కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఇటీవల కంటి పరీక్షలు నిర్వహించిన 270 మంది వృద్ధుల్లో 50 మందికి సోమవారం స్థానిక గుత్తికొండ లక్ష్మీనారాయణ కల్యాణ మండపంలో ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీచేశారు. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సమాజ సేవాకార్యక్రమాల్లో ఎంసీఏ చురుకుగా పాల్గొనటం అభినందనీయమన్నారు. తీరప్రాంత ప్రజలు ఎంసీఏ సేవలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంసీఏ ఉపాధ్యక్షుడు డాక్టర్ వి.ప్రకాశరావు, డాక్టర్ కె.వాసుదేవరావు, లక్ష్మీనారాయణ, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.